ప్రజాశక్తి
ఆదివారం 23 మార్చి 2025

మిల్లెట్ మేళాలో ప్రారంభిస్తున్న బి.జనార్ధన్‌రెడ్డి

సహజ వ్యవసాయంతో

# ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా

## మిల్లెట్ మేళా ప్రారంభ సభలో వక్తలు

**ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్**

సమాజంలో సహజ వ్యవసాయంతోనే ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసాగా ఉంటుందని పలువురు వక్తలు తెలియజేశారు. అనంత సుస్థిర వ్యవసాయ వేదిక ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరుగుతున్న మిల్లెట్ మేళా శనివారం అనంతపురం నగరంలో ప్రారంభమైంది. పెరుగుతున్న ఆరోగ్య సమస్యలకు సహజ వ్యవసాయ పద్ధతుల ద్వారా స్థానిక రకాల పంటలను పండించడమే ఏకైక పరిష్కారమని, రాబోయే కాలంలో ఆహార, ఆదాయ భద్రతను కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని "మన వ్యవసాయం, పంటలు, వంటకాలు, ఆరోగ్యం" ప్రారంభోత్సవంలో వక్తలు అభిప్రాయపడ్డారు. అనంతపురం పోలీస్ కన్వెన్షన్ సెంటర్‌లో అనంతపురం మాజీ కలెక్టర్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బి.జనార్ధన్‌రెడ్డి, ఎన్ఐఆర్‌డి డైరెక్టర్ జనరల్ డబ్ల్యుఆర్ రెడ్డి, జమ్ముకాశ్మీర్ మాజీ డిజిపి గోపాల్‌రెడ్డి, ఎపి మాస్ సిఇఒ ఎండి సిఎస్.రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని మాజీ కలెక్టర్ జనార్ధన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారిన ఆహారపు అలవాట్లు నేపథ్యంలో ఊబకాయం పెరుగుతోందన్నారు. ఇవి ఆరోగ్యాలపైన తీవ్ర ప్రభావాలు చూపుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు చిరుధాన్యాలను విరివిగా తీసుకోవడం అలవర్చుకోవాలన్నారు. సేంద్రీయ వ్యవసాయ పద్ధతుల నిపుణులు విజయరామ్ ముఖ్య అతిథిగా మాజరై మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పంట సాగును ప్రోత్సహించాలన్నారు. సహజ సాగు సూత్రాలను అనుసరించి ఎకరానికి రూ.3 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు ఆర్థిక భద్రత కల్పించవచ్చన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడంతో పాటు రైతులకు ఆర్థిక వెసులుబాటు కల్పించవచ్చన్నారు. రసాయనిక పద్ధతుల్లో పండించిన పంటలతో అనార్థాలు సంభవిస్తున్నాయని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సాగు దిశగా ప్రభుత్వాలు ప్రోత్సహించాలన్నారు. ఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వైవి.మల్లారెడ్డి అనంతపురంలో జరుగుతున్న మిల్లెట్ మేళా ఉద్దేశాన్ని వివరించారు. చిరుధాన్యాల సాగును ప్రోత్సహించడంతో పాటు వినియోగంపైనా అవగాహన కల్పించేందుకు ప్రభుత్వాలు తమ వంతు తోడ్పాటును అందించాలని కోరారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఉమా మహేశ్వరమ్మ, ఇతర అధికారులు స్టాల్స్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు జిల్లా నలుమూలల నుంచి సుమారు 800 మంది రైతులు పాల్గొన్నారు.

మిల్లెట్ వంటల కేక్‌ను కట్ చేస్తున్న అతిథులు




- పోస్టింగ్.. ఉద్యోగోన్నతుల్లో చేతులు మారుతున్న నగదు
- డబ్బులిస్తే కోరుకున్న చోట పోస్టింగ్..
- బయటకు చెప్పకూడదని విఎస్ఎలకు అధికారుల ఆదేశాలు..?

# పట్టులో ఉద్యోగోన్నతుల సిరులు..!

ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా రైతు సేవా కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న గ్రామ పట్టు పరిశ్రమ సహాయకుల ఉద్యోగోన్నతులు పట్టు పరిశ్రమ శాఖలో కొందరు ఉద్యోగులకు సిరులు కురిపిస్తున్నాయనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ఏకంగా రూ.కోటి వరకు మామూళ్లు చేసినట్లు విమర్శలు ఉన్నాయి. ఉద్యోగోన్నతికి ఒక రేటు... పోస్టింగ్‌కు ఒక రేటు నిర్ణయించి వసూళ్లకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో కలెక్టర్, ప్రత్యేక అధికారులతో విచారణ చేపడితే అవినీతి బాగోతం బయటపడే అవకాశాలు ఉన్నాయి.

**ప్రజాశక్తి-హిందూపురం**

గత ప్రభుత్వం గ్రామస్థాయిలో వ్యవసాయంతో పాటు పట్టు పరిశ్రమలో సైతం రైతులకు సహాయ సహకారాలు అందించి వ్యవసాయం, పట్టు పరిశ్రమను అభివృద్ధి చేయాలని రైతు భరోసా కేంద్రాలను గ్రామస్థాయిలో ఏర్పాటు చేసింది. కూటమి ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను రైతు సేవా కేంద్రాలుగా మార్చింది. ఇందులో విధులు నిర్వహిస్తున్న గ్రామ పట్టు పరిశ్రమ సహాయకులు (విలేజ్ సిరికల్చర్ అసిస్టెంట్)లను సాంకేతిక సహాయకులుగా (టెక్నికల్ అసిస్టెంట్)గా ఉద్యోగోన్నతులు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 140 మందికి ఉద్యోగోన్నతులు కల్పించే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో ఒక్క ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే సుమారు 66 మందికి ఉద్యోగోన్నతులు కల్పించాలని జిల్లా పరిశ్రమ అధికారులు ఫైల్ సిద్ధం చేసి కలెక్టర్‌కు నివేదికను అందించారు. విఎస్ఎ నుంచి టెక్నికల్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతులు కల్పించాలంటే గతంలో నిర్వహించిన పరీక్షల్లో వచ్చిన మార్కులు మెరిట్ ఆధారంగా రోస్టర్ పాయింట్‌లను అనుసరించాల్సి ఉంది. ఈ నిబంధనలను గాలికి వదలి రాప్తాడు మండలంలో విధులు నిర్వహిస్తున్న ఒక విఎస్ఎ ప్రధాన పాత్ర పోషించి ఉద్యోగోన్నతి కోసం ఒక్కో ఉద్యోగి నుంచి రూ.40 వేలు వసూలు చేశారని సమాచారం. వారు కోరుకున్న చోట పోస్టింగ్ ఇవ్వడానికి రూ.2 లక్షలు వసూలు చేసినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా అధికారులు సైతం అతని మధ్యవర్తిత్వంతోనే ఉద్యోగోన్నతులు, పోస్టింగ్‌లు ఇస్తున్నట్లు తెలుస్తోంది.

**కోర్టులో ఉన్నా కలెక్టర్ వద్దకు ఫైల్..!**

ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా పట్టు పరిశ్రమ శాఖలో సాంకేతిక సహాయకులుగా కల్పించిన ఉద్యోగోన్నతులలో తమకు అన్యాయం జరిగిందని శ్రీరాములు నాయక్, బి. రాధకృష్ణ, జి.ప్రసాద్‌లు గత సంవత్సరం హైకోర్టును ఆశ్రయించారు. అనంతపురం, పుట్టపర్తి జిల్లాల పట్టు పరిశ్రమ శాఖ అధికారులు ఈ నెల 19న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న 69 మంది విఎస్ఎలకు ఉద్యోగోన్నతులు కల్పిస్తు ఫైల్‌ను సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు పంపారు. ఈ విషయం కోర్టులో ఉన్నప్పటికీ వాటిని ఏ మాత్రం పట్టించుకోకుండా ఫైల్ పంపడం గమనార్హం.

**పారదర్శకత పాటించాం..**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామ పట్టు పరిశ్రమ సహాయకుల ఉద్యోగోన్నతులను పూర్తి పారదర్శకంగా వ్యవహరించి జాబితాను సిద్ధం చేశాం. ఇందులో ఎటువంటి ఒత్తిళ్లు, అవకతవకలు జరగలేదు. మెరిట్, రోస్టర్ పాయింట్లు తీసుకుని, జాబితాను ఒకటికి రెండుసార్లు పరిశీలించి ఉద్యోగోన్నతుల జాబితాను కలెక్టర్‌కు పంపాం. డబ్బుల వసూలు చేసిన విషయం తమకు తెలియదు. రోస్టర్ పాయింట్లలో తమకు అన్యాయం జరిగిందని పలువురు కోర్టుకు వెళ్లిన విషయం సైతం తమకు తెలియదు.

**పద్మమ్మ, జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారిణి, పుట్టపర్తి.**

ఫారంపాండ్‌లను తవ్వుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

# ఫారంపాండ్‌లకు సహకారం

## కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

ఐదు ఎకరాల లోపు ఉన్న ప్రతి రైతూ ఫారంపాండ్ ఏర్పాటు చేసుకునేందుకు సహకారం అందిస్తామని కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ తెలియజేశారు. ప్రపంచ జల దినోత్సవంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూడేరు మండలం చోళ సముద్రం గ్రామంలో రైతు ఎర్రిస్వామి పొలంలో ఫారంపాండ్ ఏర్పాటుకు సంబంధించి భూమి పూజ పనులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చోళసముద్రం గ్రామానికి 21 ఫారంపాండ్‌లకు అనుమతులు ఉన్నాయన్నారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలన్నారు. 5 ఎకరాలు అంతకంటే తక్కువ పొలం ఉన్న వారికి కూడా ఫారంపాండ్స్ ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. ఫారంపాండ్‌లో నిల్వ ఉంచిన నీటిని రైతులు పంట పొలాలకు ఉపయోగించుకోవాలని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, డ్వామా పీడీ సలీమ్ బాషా, తహశీల్దార్ మహబూబ్ బాషా, ఎంపీడీవో కుళాయి స్వామి, ఈవోఆర్డీ రాధాకృష్ణ, ఏపీవో తులసి ప్రసాద్, సెక్రటరీ సుభాషిణి, సర్పంచి రమాదేవి, మండల కన్వీనర్ మురళి పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలను కూలుస్తాం

- అది చేయొద్దు.. ఇది చేయొద్దంటూ చేతులు కట్టేయొద్దు
- మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకర్ రెడ్డి

**ప్రజాశక్తి-తాడిపత్రి**

తాడిపత్రిలో అక్రమంగా నిర్మించిన కట్టడాలని కూల్చివేస్తామని, ఇందులో ఎలాంటి సందేహం లేదని మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఉదయం తాడిపత్రి తహశీల్దార్ కార్యాలయానికి అనంతపురం ఆర్డీవో కేశవనాయుడు వచ్చారన్న సమాచారంతో ప్రభాకర్‌రెడ్డి అక్కడికెళ్లారు. అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. తాడిపత్రి పట్టణంలో వైసిపి నాయకులు చేపట్టిన అక్రమ కట్టడాలపై ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. అనంతరం జెసి నివాసంలో ప్రభాకర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వైసిపి రాష్ట్ర నాయకుడు రమేష్ రెడ్డి, మైనారిటీ నాయకుడు ఫయాజ్ బాషా, గాంధీ కట్ట సమీపంలోని అంబటి రాఘవ రెడ్డి, పుట్లూరు రోడ్డులో ఆకుల నాగిరెడ్డి భవన నిర్మాణాలు మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నాయని చెప్పారు. వాటన్నింటిని చట్ట ప్రకారం తొలగిస్తామని తెలియజేశారు. నిబంధనలను పాటిస్తూనే వీటిని తొలగిస్తామన్నారు. ఫయాజ్ బాషాకు పలుమార్లు మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చినా ఆయన నుంచి స్పందన లేదన్నారు. ఆయన స్పందించకపోవడంతోనే శుక్రవారం తాను ఫయాజ్ బాషా ఇంటి వద్దకు వెళ్లాల్సి వచ్చిందన్నారు. తాను అక్కడికి వెళ్లకపోతే పరిస్థితి మరోలా ఉండేదన్నారు. శుక్రవారం నాడు తాడిపత్రిలో జరిగిన ఘర్షణ పోలీసుల వైఫల్యంతోనే జరిగిందన్నారు. మున్సిపాల్టీలో నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా నిర్మాణాలు చేబడితే అధికారులు చూస్తూ ఊరుకోరన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా తాడిపత్రిలో ఫ్యాక్షన్ చేస్తానన్న మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఎక్కిడికి వెళ్లారని ప్రశ్నించారు. కోమటికుంట్లలో 45 ఎకరాలు భూములు కొట్టేసిన చరిత్ర మాజీ ఎమ్మెల్యేది అన్నారు. ఆ వ్యవహారాన్ని బట్టబయలు చేస్తానన్నారు. సోమవారం నుంచి ఎవరెవరు అక్రమ నిర్మాణాలు చేపట్టారో వారందరి కట్టడాలను నిబంధనలు మేరకు కూల్చివేస్తామన్నారు.

**'చేతులు కట్టేయద్దు'**

ప్రతిపక్షంలో ఉండగా తాను, తన కుమారుడు ఎన్నో ఇబ్బందులు పడ్డాం.. ఇప్పుడు అధికారంలో ఉండి అది చేయకూడదు.. ఇది చేయకూడదు అంటూ పైనుంచి తమ చేతులు కట్టేయద్దంటూ ప్రభాకర్‌రెడ్డి అధిష్టానాన్ని కోరారు. ఇకపై ఎవరి మాట వినమన్నారు. తాను, తన కుమారుడు జైలు గోడల మధ్య గడిపిన జీవితం గుర్తుకు తెచ్చుకుంటే ఆ పరిస్థితి జీవితంలో ఎవరికీ రాకూడదని అనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జరిగిన అన్యాయాన్ని గుర్తించి అది చేయకు.. ఇది చేయకు అని అధిష్టానం సూచించవద్దని తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వీటిని గమనించాలని విజ్ఞప్తి చేశారు.

తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న జెసి.ప్రభాకర్‌రెడ్డి

# మాదిగల అభివృద్ధిపై చర్చకు సిద్ధం

## మాదిగలంతా చంద్రబాబు వెంటే ఉంటాం-మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

ఎవరి హాయంలో మాదిగలు అభివృద్ధి చెందారో బహిరంగ చర్చకు సిద్ధమని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు సవాల్ విసిరారు. శనివారం రోడ్డు భవనాల శాఖ అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశాన్ని తీర్మాణం చేసి దళితుల్లో ఆర్థిక అసమానతలు లేని ఆర్థిక అభివృద్ధికి నోచుకోని దళితులకు న్యాయం జరిగేలా తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం అన్నారు. గతంలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమం ప్రారంభ దశలో వర్గీకరణకు వెన్నుదన్నుగా నిలిచిన నాయకుడు చంద్రబాబు అన్నారు. 2000 వర్గీకరణ రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా అమలు చేసి 45 వేల ఉద్యోగాలు మాదిగ ఉప కులాలకు కల్పించారని తెలిపారు. అయితే రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా కాదు పార్లమెంట్‌లో చట్టం చేసి ఎస్సీ వర్గీకరణ చేసుకోవాలని సుప్రీం కోర్టు ఆదేశించిందన్నారు. అప్పటి నుంచి అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు వర్గీకరణ చేయడంలో అలసత్వం వహిస్తు వచ్చాయని తెలిపారు. నాడు నేడు చంద్రబాబు సారథ్యంలోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం అయిందన్నారు. ఎప్పుడో దూర చూపుతో తీసుకున్న ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని దేశ వ్యాప్తంగా అమలు దిశగా నడుస్తున్నారని, సుప్రీం కోర్టు కూడా వర్గీకరణ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకే అధికారం ఇవ్వడం వంటివి నిదర్శనంగా నిలిచాయని తెలిపారు. మాల, మాదిగల్లో చిచ్చుపెట్టేందుకు చంద్రబాబు యత్నిస్తున్నారనివైసిపి నాయకుడు ఆదిమూలపు సురేష్ చెప్పడం ఆ పార్టీకి, అతనికి అవగాహన రాహిత్యానికి, అవివేకానికి నిదర్శనమన్నారు. మాజీ సిఎం జగన్ మాల, మాదిగ, రెల్లి మూడు కార్పొరేషన్‌లు పెట్టింది ఆలోచనలు ఏమనాలని అప్పుడు కుల రాజకీయం కనబడలేదా అంటూ ప్రశ్నించారు. మాదిగలకు జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, చారిత్రాత్మక నిర్ణయాలపై ఎవరి ప్రభుత్వం చేసిందన్న అంశంపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నాని దమ్ముంటే వైసిపి నాయకులు చర్చకు రావాలన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

# అర్హతలేని వైద్యం చేస్తే శిక్ష తప్పదు

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఇబి దేవి

**ప్రజాశక్తి-రాయదుర్గం**

అర్హత లేని వ్యక్తులు వైద్యం పేరుతో నకిలీ వైద్యం చేసి ప్రాణాలతో చెలగాటమాడితే శిక్షలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఇబి దేవి హెచ్చరించారు. మూసా క్లినిక్‌లో ప్రథమ చికిత్స అందించాల్సిన వ్యక్తి ఐవి బాటిల్స్ పెట్టి మూడేళ్ల చిన్నారి మృతిచెందినట్లు శుక్రవారం పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించిన డిఎంహెచ్ఒ శనివారం విచారణ చేపట్టి మూసాక్లినిక్‌ను సీజ్ చేసి నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత లేని వ్యక్తులు వైద్యులు అంటూ బోర్డు పెట్టుకుని అభం శుభం తెలియని రోగులను ఆకర్షించి ప్రాణాలు హరిస్తుండటం బాధాకరమన్నారు. ప్రథమ చికిత్స మాత్రమే అందించాల్సిన వ్యక్తులు అత్యాశతో రోగులను పీడించి ఇంజక్షన్లు, యాంటీబయాటిక్‌లు, స్టెరాయిడ్లు వేసి ప్రాణాలకు ముప్పు తేవడం సహించమన్నారు. నెలరోజుల్లో వైద్యం వికటించి ఇద్దరు మరణించారన్న వార్తలు తనను కలిచివేశాయన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని, చర్యలు చేపట్టాలని ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి త్యాగరాజు, ఆరోగ్య విద్య విస్తరణ అధికారి గంగాధర్, వైద్యులు డాక్టర్ రమేష్, ఆరోగ్య బోధకులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఆర్ఎంపి క్లినిక్‌ను సీజ్ చేస్తున్న డిఎంహెచ్ఒ ఇబి దేవి

# ఈద్గాల్లో పారిశుధ్య పనులు చేపట్టండి

## మేయర్ మహమ్మద్ వసీం

**ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్**

రంజాన్ పండుగను దృష్టిలో ఉంచుకుని నగరంలోని అన్ని ఈద్గాల వద్ద ముందస్తుగా శానిటేషన్, పారిశుధ్య పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మేయర్ మహమ్మద్ వసీం సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని ఈద్గాలల్లో చేపట్టిన శానిటేషన్ పనులను మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రంజాన్ లోపు పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పండుగ రోజు నీటిని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తమ దృష్టికి తీసుకొచ్చి వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా లైటింగ్ సౌకర్యాలను కూడా కల్పిస్తున్నట్టు వెల్లడించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేసే దిశగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా బోరు వేయించాలని ముతవల్లి షకీల్‌షఫీ కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రహంతుల్లా, అబూసాలెహ, లాలు, శంషుద్దీన్, ఎంహెచ్ఒ విష్ణుమూర్తి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఈద్గాలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న మేయర్ మొహమ్మద్ వసీం

చేపపిల్లలను వదులుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

# మత్స్య సంపద పెంపునకు చర్యలు

## కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

కేటాయించిన లక్ష్యాలను చేరుకుని మత్స్య సంపద పెంచేలా అన్ని విధాలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా 2024–25 సంవత్సరానికి చెరువుల్లో 40 శాతం సబ్సిడీతో చేప పిల్లలు విడుదల చేసే కార్యక్రమాన్ని కొర్రకోడు పిఎబిఆర్ డ్యాం వద్ద శనివారం నిర్వహించారు. కలెక్టర్ డ్యాంలో స్వయంగా చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎబిఆర్ రిజర్వాయర్‌లో 2024–25 సంవత్సరానికి 5 లక్షల చేపపిల్లలను వదులుతున్నట్లు చెప్పారు. మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్, డ్వామా పీడీ సలీమ్ బాషా, తహశీల్దార్ మహబూబ్ బాషా, ఫిషరీస్ డిడి శ్రీనివాస నాయక్, ఎఫ్‌టిఐఫ్ ఆసిఫ్, బాబు నాయక్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

# డేటా నైపుణ్యాలతో 'ఉపాధి' మెరుగు

## ఎస్వీ డిగ్రీ కళాశాల వైస్ ఛైర్మన్ సి.చక్రధరరెడ్డి

**ప్రజాశక్తి-అనంతపురం**

కంప్యూటర్ సైన్స్‌లో డేటా నైపుణ్యాలతో ఉద్యోగావకాశాలు మెరుగ్గా ఉంటాయని ఎస్వీ డిగ్రీ కళాశాల వైస్‌ఛైర్మన్ సి.చక్రధరరెడ్డి సూచించారు. శనివారం స్థానిక ఎస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాజిస్టిక్స్ డేటా అర్కిటెక్చర్, డేటా సైన్స్ వంటి ఉద్యోగాలకు మంచి డిమాండ్ ఉందన్నారు. కొత్తగా ఉద్యోగాల్లో చేరే వారు కూడా డేటా సైన్స్ రంగంలోకి వెళ్లేందుకు ఇష్టపడుతున్నారన్నారు. ఇందులో ఉన్న విద్యార్థులు నూతన అవకాశాల గురించి తెలుసుకోవాలన్నారు. అనంతరం అనంతపురం ఆర్ట్స్ కళాశాల కంప్యూటరు సైన్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ ఎన్.ఉదయ్ భాస్కర్ ప్రస్తుత సమాజంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వివిధ రంగాలను మార్చగల, ఆరోగ్య సంరక్షణ, రవాణా, ఆర్థికం, విద్య, మార్కెటింగ్, వినోదం వంటి అనేక పరిశ్రమలను విప్లవాత్మకంగా మార్పుల గురించి వివరించారు. తర్వాత విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ ప్రదర్శనలు తిలకించి అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్‌విఐ ప్రసాద్, ఎస్‌వి కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ కె.నటరాజ్, కంప్యూటర్ సైన్స్ విభాగం ఎన్.లావణ్య, టి.విక్రమ్, పేట రామకృష్ణయ్య, సి.దివ్యశ్రీ, డి.తిమ్మరాజు, ఎన్.దివ్య, బి.జాహ్నవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా బీటెక్ సిలబస్

## జెఎన్‌టియు విసి హెచ్.సుదర్శన్ రావు

**ప్రజాశక్తి-అనంతపురం**

2023 జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా నూతన సిలబస్ రూపకల్పన పూర్తి చేసినట్లు జెఎన్‌టియు ఉపకులపతి హెచ్.సుదర్శనరావు తెలిపారు. శనివారం స్థానిక జెఎన్‌టియు ఉపకులపతి కాన్ఫరెన్స్ హాలులో బోర్డ్ అఫ్ స్టడీస్‌పై సమీవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న బిటెక్ సిలబస్‌ను 2023లో న్యూ ఎడ్యుకేషన్ పాలసీకి అనుగునంగా మార్పులు చేశామన్నారు. కావున బిటెక్ 3వ, 4వ సంవత్సరానికి కావాల్సిన పాఠ్యాంశాలను తయారు చేసేందుకు ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా క్వాంటం కంప్యూటింగ్‌లో మైనర్ చేయడానికి అనుమతి ఉంటుందన్నారు. 40 శాతం క్రెడిట్స్ ఆన్‌లైన్‌లో చదువుకోవడానికి అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. దీంతోపాటు మ్యాండటరీగా ఐదురోజుల వర్క్‌షాపు, ప్రతి సెమిస్టర్‌లో ఎక్స్‌పర్ట్ లెక్చర్, క్రెడిట్ డిపాజిట్ కోసం ఆమోదం తెలిపినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, ఓఎస్‌డి విసి ఎన్.దేవన్న, పిఆర్.భానుమూర్తి, డిఎపి ఎస్‌వి సత్యనారాయణ, బోర్డు ఆఫ్ స్టడీస్ ఛైర్‌పర్సన్లు, సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెఎన్‌టియూ విసి హెచ్.సుదర్శన్ రావు

చలివేంద్రంలో నీరు పోస్తున్న ఎంపి అంబికా

## చలివేంద్రం ఏర్పాటు

**అనంతపురం రూరల్ :** శ్రీరామ వాటర్ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపి అంబికా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు శ్రమిస్తున్న శ్రీరామ వాటర్ ప్యూరిఫైడ్ సంస్థకు అభినందనలు తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వాటర్ ప్లాంట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE: ANANTHAPURAMU**
**E.P. No:759/2024 in A.A. No:13/2023**
**Between:**
M/s. Shriram Finance Limited Ananthapuramu Branch-2, Rep. by its Authorized Singatory B.Chandra Sekhar ...**D.Hr.**
**And**
S. Radhamma and another ...**J.Drs.**
**J.Dr No:2 కి Order 21 Rule 37 CPC Notice**
**J.Dr No:2**
Boya Manjunath S/O S.Balaiah, D No 4-469, Akkampalli Anantapuramu Dist.
పై పిటీషను బాకీ మొత్తమును రాబట్టుకొనుటకు గాను దావా దాఖలు చేసిన E.P.లో 2వ J.Dr అయిన మీరు 01/04/2025వ తేదిన హాజరగుటకు గాను వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 10:30 గం॥లకు పై కోర్టువారి ఎదుట ఖుద్దున గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
**J.L.Narasimhulu,**
Advocate, Ananthapuram.

**IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE: ANANTHAPURAMU**
**E.P. No:982/2024 in A.A. No:187/2021**
**Between:**
M/s. Shriram Finance Limited Ananthapuramu Branch-1, Rep. by its Authorized Singatory B.Chandra Sekhar ...**D.Hr.**
**And**
K. Anil Kumar and others ...**J.Drs.**
**J.Dr No:1 కి Order 21 Rule 37 CPC Notice**
**J.Dr No:1**
K.Anil Kumar, S/o K.Subramamanyam. D.No:2-393, 3rd Road. Anantapuramu.Now D.No.6-655-A.main Road.Narpala (v&m) Anatapuramu Dist.
పై పిటీషను బాకీ మొత్తమును రాబట్టుకొనుటకు గాను దావా దాఖలు చేసిన E.P.లో 1వ J.Dr అయిన మీరు 02/04/2025వ తేదిన హాజరగుటకు గాను వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 10:30 గం॥లకు పై కోర్టువారి ఎదుట ఖుద్దున గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
**J.L.Narasimhulu,**
Advocate, Ananthapuram.

**IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE: ANANTHAPURAMU**
**E.P. No:856/2024 in A.A. No:237/2021**
**Between:**
M/s. Shriram Finance Limited Ananthapuramu Branch-2, Rep. by its Authorized Singatory B.Chandra Sekhar ...**D.Hr.**
**And**
Sayyad Shakeer Basha & anothers ...**J.Drs.**
**J.Dr No:1 కి Order 21 Rule 37 CPC Notice**
**J.Dr No:1**
Sayyad Shakeer Basha, S/o Sayyad Shafi Sab, D.No.28-4-594 Drivers Colony, Ashok Nager. Anantapuramu.
పై పిటీషను బాకీ మొత్తమును రాబట్టుకొనుటకు గాను దావా దాఖలు చేసిన E.P.లో 1వ J.Dr అయిన మీరు 28/03/2025వ తేదిన హాజరగుటకు గాను వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 10:30 గం॥లకు పై కోర్టువారి ఎదుట ఖుద్దున గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
**J.L.Narasimhulu,**
Advocate, Ananthapuram.

**IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE: ANANTHAPURAMU**
**E.P. No:762/2024 in A.A. No:01/2023**
**Between:**
M/s. Shriram Finance Limited Ananthapuramu Branch-2, Rep. by its Authorized Singatory B.Chandra Sekhar ...**D.Hr.**
**And**
M.Kiran kumar & anothers, ...**J.Drs.**
**J.Dr No:1 కి Order 21 Rule 37 CPC Notice**
**J.Dr No:1**
M.Kiran Kumar, S/o M.Subbarayudu, D.No:7-67, Chowdamma Veedhi, Narpala, Anantapuram Dist.
పై పిటీషను బాకీ మొత్తమును రాబట్టుకొనుటకు గాను దావా దాఖలు చేసిన E.P.లో 1వ J.Dr అయిన మీరు 26/03/2025వ తేదిన హాజరగుటకు గాను వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 10:30 గం॥లకు పై కోర్టువారి ఎదుట ఖుద్దున గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
**J.L.Narasimhulu,**
Advocate, Ananthapuram.

**IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE: ANANTHAPURAMU**
**E.P. No:855/2024 in A.A. No:58/2021**
**Between:**
M/s. Shriram Finance Limited Uravakonda Branch Rep. by its Authorized Singatory B.Chandra Sekhar ...**D.Hr.**
**And**
G.Lokesh & anothers, ...**J.Drs.**
**J.Dr No:1 కి Order 21 Rule 37 CPC Notice**
**J.Dr No:1**
G.Lokesh, S/o Late G.Obulesu, D.No:3-72B, SivaramPeta (V), Kuderu (M), Anantapuramu Dist.
పై పిటీషను బాకీ మొత్తమును రాబట్టుకొనుటకు గాను దావా దాఖలు చేసిన E.P.లో 1వ J.Dr అయిన మీరు 28/03/2025వ తేదిన హాజరగుటకు గాను వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 10:30 గం॥లకు పై కోర్టువారి ఎదుట ఖుద్దున గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
**J.L.Narasimhulu,**
Advocate, Ananthapuram.

**IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE: ANANTHAPURAMU**
**E.P. No:755/2024 in A.A. No:793/2021**
**Between:**
M/s. Shriram Finance Limited Ananthapuram Branch-1, Rep. by its Authorized Singatory B.Chandra Sekhar ...**D.Hr.**
**And**
V.Padmanabaiah & anothers ...**J.Drs.**
**J.Dr No:1 కి Order 21 Rule 37 CPC Notice**
**J.Dr No:1**
V.Padmanabaiah S/o V.Suryanarayana, D.No.19-3-78, Rani. Nagar, old town, Anantapuramu.
పై పిటీషను బాకీ మొత్తమును రాబట్టుకొనుటకు గాను దావా దాఖలు చేసిన E.P.లో 1వ J.Dr అయిన మీరు 26/03/2025వ తేదిన హాజరగుటకు గాను వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 10:30 గం॥లకు పై కోర్టువారి ఎదుట ఖుద్దున గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
**J.L.Narasimhulu,**
Advocate, Ananthapuram.

## పవన్‌కళ్యాణ్‌ను కలిసిన టిసి వరుణ్

**అనంతపురం కార్పొరేషన్ :** కర్నూలు జిల్లా పర్యటనకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను అహుడా ఛైర్మన్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా కర్నూలు జిల్లా ఓర్వకల్లు విమానాశ్రమంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 'హాయ్ వరుణ్' అంటూ పవన్ కళ్యాణ్ ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ కరచాలనం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE: ANANTHAPURAMU**
**E.P. No:854/2024 in A.A. No:62/2020**
**Between:**
M/s. Shriram Finance Limited Ananthapuram Branch-1, Rep. by its Authorized Singatory B.Chandra Sekhar ...**D.Hr.**
**And**
Bana Murali Krishna Reddy & anothers ...**J.Drs.**
**J.Dr No:1&2 కి Order 21 Rule 37 CPC Notice**
**J.Dr No:1**
Bana Murali Krishna Reddy, S/o Bana Bramananda Reddy, D.No: 6-92, K.K.Palli Colony, Nandamuri Nager. Anantapuramu.
**J.Dr No:2**
D.Vinod Kumar, S/o D.Obulesu, D.No: 5-64, 11th Cross, Bhairava Nager. Near RTO Office, Anantapuramu.
పై పిటీషను బాకీ మొత్తమును రాబట్టుకొనుటకు గాను దావా దాఖలు చేసిన E.P.లో 1 మరియు 2వ J.Drs అయిన మీరు 28/03/2025వ తేదిన హాజరగుటకు గాను వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 10:30 గం॥లకు పై కోర్టువారి ఎదుట ఖుద్దున గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
**J.L.Narasimhulu,**
Advocate, Ananthapuram.

**IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE: ANANTHAPURAMU**
**E.P. No:760/2024 in A.A. No:11/2023**
**Between:**
M/s. Shriram Finance Limited Ananthapuram Branch-2, Rep. by its Authorized Singatory B.Chandra Sekhar ...**D.Hr.**
**And**
M.Mahesh & anothers ...**J.Drs.**
**J.Dr No:1 కి Order 21 Rule 37 CPC Notice**
**J.Dr No:1**
Malkari Mahesh,S/o M Sankar Rao, D No 18-295, Neeruganti Street, Anantapuramu.
పై పిటీషను బాకీ మొత్తమును రాబట్టుకొనుటకు గాను దావా దాఖలు చేసిన E.P.లో 1వ J.Dr అయిన మీరు 28/03/2025వ తేదిన హాజరగుటకు గాను వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 10:30 గం॥లకు పై కోర్టువారి ఎదుట ఖుద్దున గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
**J.L.Narasimhulu,**
Advocate, Ananthapuram.

**IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE: ANANTHAPURAMU**
**E.P. No:853/2024 in A.A. No:37/2019**
**Between:**
M/s. Shriram Finance Limited Ananthapuram Branch-1, Rep. by its Authorized Singatory B.Chandra Sekhar ...**D.Hr.**
**And**
Purandhara Somara ...**J.Dr.**
**J.Dr కి Order 21 Rule 37 CPC Notice**
**To,**
**J.Dr**: Purandhara Somara, S/o Jayasimha, D No: 6/5/545.Ram Nager, Anantapuramu.
Buss:Somara publication (Printing press).
పై పిటీషను బాకీ మొత్తమును రాబట్టుకొనుటకు గాను దావా దాఖలు చేసిన E.P.లో J.Dr అయిన మీరు 28/03/2025వ తేదిన హాజరగుటకు గాను వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 10:30 గం॥లకు పై కోర్టువారి ఎదుట ఖుద్దున గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
**J.L.Narasimhulu,**
Advocate, Ananthapuram.

**IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE: ANANTHAPURAMU**
**E.P. No:764/2024 in A.A. No:29/2023**
**Between:**
M/s. Shriram Finance Limited Ananthapuramu Branch-1, Rep. by its Authorized Singatory B.Chandra Sekhar ...**D.Hr.**
**And**
Jahangeer Basha Shaik and another ...**J.Drs.**
**J.Dr No:1 కి Order 21 Rule 37 CPC Notice**
**J.Dr No:1**
Jahangeer Basha Shaik, S/o Mahammad Shek, , D No:3-00, Marthadu Village, Garladinne (M), Ananthapuramu Dist.
పై పిటీషను బాకీ మొత్తమును రాబట్టుకొనుటకు గాను దావా దాఖలు చేసిన E.P.లో 1వ J.Dr అయిన మీరు 01/04/2025వ తేదిన హాజరగుటకు గాను వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 10:30 గం॥లకు పై కోర్టువారి ఎదుట ఖుద్దున గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
**J.L.Narasimhulu,**
Advocate, Ananthapuram.

**IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE: ANANTHAPURAMU**
**E.P. No:943/2024 in A.A. No:614/2021**
**Between:**
M/s. Shriram Finance Limited Ananthapuramu Branch-2, Rep. by its Authorized Singatory B.Chandra Sekhar ...**D.Hr.**
**And**
R.Venkataramanamma and another ...**J.Drs.**
**J.Dr No:2 కి Order 21 Rule 37 CPC Notice**
**J.Dr No:2**
R.Kishor Kumar, S/o R.Sanjeevappa, Aged About::38 Yrs, D.No: 12/4/140/1, Obuladev Nagar, Anantapuramu.
పై పిటీషను బాకీ మొత్తమును రాబట్టుకొనుటకు గాను దావా దాఖలు చేసిన E.P.లో 2వ J.Dr అయిన మీరు 04/04/2025వ తేదిన హాజరగుటకు గాను వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 10:30 గం॥లకు పై కోర్టువారి ఎదుట ఖుద్దున గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
**J.L.Narasimhulu,**
Advocate, Ananthapuram.

# అప్పారి వెంకటస్వామి ఆశయాలను కొనసాగిస్తాం

### యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య

**ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్**

ఉపాధ్యాయుల జీవితాల్లో వెలుగు తీసుకొచ్చిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపకుల్లో ఒకరు అప్పారి వెంకటస్వామి ఆశయాలను కొనసాగిస్తామని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య, జిల్లా గౌరవాధ్యక్షులు రమణయ్య అన్నారు. అప్పారి వెంకటస్వామి వర్థంతిని పురస్కరించుకుని శనివారం నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో చిత్రపటానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు ఒక వైపు అరకొర వేతనాలు మరోవైపు మేనేజ్‌మెంట్లు, విద్యాధికారులు ప్రభుత్వ నిరంకుశ వైఖరి కింద నలిగిపోతున్న ఉపాధ్యాయులకు ధైర్యం చెప్పి ముందుకు నడిపించిన నాయకుడు అప్పారి వెంకటస్వామి అన్నారు. అన్ని క్యాడర్ల ఉపాధ్యాయులను ఐక్యంగా ఉంచడం కోసం యుటిఎఫ్‌ను ఏర్పాటు చేసిన వారిలో ముఖ్య నాయకుడు అప్పారావు వెంకటస్వామి అన్నారు. యుటిఎఫ్‌ను బలోపేతం మరింత చేయడానికి మనమందరం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు, ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్, నాయకులు నాగేంద్ర, నాయకులు వీరేశ్వరాచారి, పవన్ కుమార్, మహమ్మద్ గౌస్, వెంకటనాయుడు, రాజేంద్ర, శివప్రసాద్, రాజకుల్లాయప్ప, వెంకటేశులు, శివానంద, జగదీశ్వర రెడ్డి, విజయుడు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

# పెన్నహోబిలం ఘటనపై విచారించాలి : సిపిఎం

**ప్రజాశక్తి-ఉరవకొండ**

మండల పరిధిలోని పెన్నోబిల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తులు సమర్పించిన బంగారు నగల మాయంపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో హుండీ లెక్కింపులో అమిద్యాల గ్రామానికి చెందిన భక్తులు నిలువు దోపిడీ ఇచ్చిన దాదాపు రూ.5లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు మూట కట్టి హుండీలో వేయగా అధికారులు హుండీ లెక్కింపులో ఆభరణాలను మాయం చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీయడం దారుణమన్నారు. దొంగిలించిన సొమ్ము పంపకాల్లో విభేదాలు ఏర్పడి బయటపడిన వ్యవహారంపై బాధ్యులైన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో పాటు ఆలయ అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. హుండీ లెక్కింపులో డబ్బును మాయం చేసిన ఘటనలు ఆలయంలో కొత్తేమీ కాదన్నారు. అధికారులపై ఎన్నో అభియోగాలు ఉన్నాయన్నారు. వెంటనే అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి ,మండల కార్యదర్శి మధుసూదన్, రైతుసంఘం నాయకులు మురళి, వీరాంజనేయులు, ఎస్‌ఎఫ్‌ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు నందు, హరూన్‌రషీద్, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

# ఆ సేవా కార్యక్రమాలేవీ.?

**ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి**

ఎన్నికలు సమీపంలో ఉంటే మాత్రం రాజకీయ నాయకుల హడావుడి అంతాఇంతా ఉండదు. ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నట్టు రాజకీయవర్గాల్లో సందడి నడుస్తుంది. గతేడాది సరిగ్గా ఇదే సమయంలో ఎన్నికలుండగా చూస్తే పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు నడిచాయి. ప్రధానంగా వేసవి వచ్చిందంటే చాలు ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎక్కడ చూసినా వారితోపాటు, వారి అనుయాయుల పేర్ల మీద చలివేంద్రాలు వెలిసేవి. మజ్జిగ పంపిణీ కేంద్రాలు కూడా కొన్ని చోట్ల నడిచాయి. ఇప్పుడు చూస్తే మార్చి ఆరంభంలోనే ఎండలు మండుతున్నాయి. ఈ వారంలో గరిష్టంగా 41.1 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రత చేరింది. ఇంతటి తీవ్రత ఉన్నా చలివేంద్రాలు చూస్తే అక్కడక్కడ తప్ప పెద్దగా ఏర్పాటు చేసిన దాఖలాల్లేవు. కనీసం తాగునీటి సమస్యల పరిష్కారం కోసం నేతలు చేసిన ప్రయత్నాలు కూడా పెద్దగా కనిపించడం లేదు. ఇప్పటికే భూగర్భ జలాలు రోజురోజుకూ పడిపోతున్నాయి. అనేక గ్రామల్లో నీటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇదే సమయంలో రంజాన్ మాసం నడుస్తోంది. ఎన్నికల సమయంలో అయితే నేతలు పెద్దఎత్తున ఇఫ్తార్ విందులుచ్చేవారు. మైనార్టీలు అధికంగానున్న చోట ఇవి మరింత ఎక్కువగా ఉండేవి. ఈసారి ఇఫ్తార్ విందులిచ్చిన నేతలు నామమాత్రంగానే ఉన్నాయి. మాజీ జెడ్పీ ఛైర్మన్ చమన్ సాబ్ కుమారుడు ముఖ్తియర్ విందు ఇచ్చిన వారిలోనున్నారు.

ఈ వారంలో ప్రధానంగా ముందుకొచ్చిన సమస్యల్లో ఉపాధి హామీ సమస్యలు ప్రముఖంగా ఉన్నాయి. వేసవి కాలం కావడంతో వ్యవసాయ పనుల్లేవు. ఇటువంటి సమయంలో వ్యవసాయ పనులను చేపట్టాల్సి ఉంది. జిల్లాలో అక్కడక్కడా ప్రారంభమైనా బిల్లుల చెల్లింపుల్లో తీరని జాప్యం జరుగుతోంది. పది వారాల వరకు కూడా చేసిన పనికి బిల్లులు రావడం లేదు. వ్యవసాయ కార్మికుల సమస్యలను తెలుసుకునేందుకు ఏపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున జిల్లాలో స్కూటర్ ర్యాలీలతోపాటు, సచివాలయాల్లో అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లారు. కాని ప్రభుత్వం వైపు నుంచి ఇప్పటికీ బిల్లుల చెల్లింపులు జరగలేదు. ఈ వారంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు జిల్లా పర్యటన చేశారు. సోలార్ పార్కుల పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. ఈ పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి ఏ మేరకు లభిస్తోంది. రైతులకు ఏ మేరకు ప్రయోజనం చేకూరుతోందని పరిశీలించారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ద్వారా రైతులకు చేకూరుతున్న ప్రయోజనం తక్కువని ఆయన చెప్పారు. ఏడాదికి రూ.31 వేలు కాకుండా నెలకు రూ.30 వేలు లీజు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒకవైపు జిల్లాలో పెద్దఎత్తున సోలార్, విండ్ పరిశ్రమలు మంజూరవుతున్నాయి. సుమారు లక్ష ఎకరాల వరకు భూములను వీటి కోసం సేకరించే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇంత పెద్దఎత్తున భూములు రైతుల నుంచి పోతుండటంపై చాలా మంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సోలార్ వలన గ్రామాలకు గ్రామాలే ఖాళీ అయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయి.

# నాసా పోటీలో 'శ్రీ చైతన్య' విజయభేరి

**ప్రజాశక్తి-అనంతపురం సిటీ**

ప్రతిభ కనబరిచిన విద్యార్థినులతో శ్రీచైతన్య ఎజిఎం సుబ్బారెడ్డి

ఇటీవల ప్రకటించిన నాసా ఫలితాల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులతో విజయభేరి మోగించారని విద్యాసంస్థల ఎజిఎం సుబ్బారెడ్డి తెలిపారు. ఈమేరకు శనివారం స్థానిక కమ్మభవన్ సమీపంలో ఉన్న శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'లివ్ ఇన్ హెల్తీ స్పేస్' అనే ప్రాజెక్టులో భాగంగా తయారు చేసిన స్పేస్ హోటల్, స్పేస్ కాలనీ, ఆస్ట్రోనాయిడ్స్ మైనింగ్ విభాగాల్లో విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు జాతీయస్థాయిలో మొదటి, రెండో స్థానాలను కైవసం చేసుకున్నాయని తెలిపారు. అనంతపురం -3, అనంతపురం సిబిఎస్ఇ, అనంతపురం 7, అనంతపురం 12 బ్రాంచుల విద్యార్థులు జాతీయస్థాయిలో మొదటి స్థానం, అనంతపురం 6, గుంతకల్లు రెండవ బ్రాంచ్, కొత్తచెరువు బ్రాంచ్, కదిరి బ్రాంచులకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయిలో ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు విశ్వనాథ్, సమీనాఖాన్, వెంకటేష్, కరీముల్లా, పర్వీన్‌భాను, మురళి, శ్రీనివాసరెడ్డి, పురుషోత్తం, బాలకృష్ణ, కోఆర్డినేటర్లు రాధాకృష్ణ, తిరుమలేష్, నాగభూషణం, ఇర్షాద్‌అహ్మద్, డీన్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఫ్యామిలీ కోర్టు జడ్జి డాక్టర్ హరిత

# పోక్సో చట్టంపై అవగాహన అవసరం

### ఫ్యామిలీ కోర్టు జడ్జి డాక్టర్ హరిత

**ప్రజాశక్తి-అనంతపురం**

మహిళా అభ్యున్నతికి తీసుకొచ్చిన పోక్సో చట్టంపై అవగాహన అవసరమని ఫ్యామిలీ కోర్టు జడ్జి డాక్టర్ హరిత సూచించారు. శనివారం నగరంలోని లేడీస్ క్లబ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మహిళలంతా కూటమిగా ఏర్పడి మానవత్వాన్ని చాటుకోవడం గొప్ప విషయమన్నారు. లేడీస్ క్లబ్ ద్వారా చేస్తున్న సేవలను కొనియాడారు. లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో జి.సి.వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ అమ్మాయిలకు శానిటరీ నాపెకిన్స్ ఇవ్వడం సంతోషకరమన్నారు. అలాగే లెప్రసీ కాలనీలో 25 కుటుంబాలకు నెలకు సరిపడా సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్స్ సంస్థ సుశీల, సీనియర్ క్లబ్ నెంబర్ సెమీన్ షఫీ, పరిటాల శైలజ, ఎంఆర్ వాణి, సెక్రటరీ పద్మ నారాయణరెడ్డి, ట్రెజరర్ అరుణశ్రీ, జాయింట్ సెక్రటరీ నవీన, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**యల్లనూరు :** మండల కేంద్రంలో వెలసిన లక్ష్మీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రథోత్సవాన్ని పురస్కరించుకుని విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఎఇ రవీంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోండి

**పుట్లూరు :** నియోజకవర్గంలోని రైతులందరూ తప్పనిసరిగా మీ పరిధిలోని రైతు సేవా కేంద్రాలకు వెళ్లి తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ శనివారం ఒక ప్రకటనలో కోరారు. రైతులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకుంటేనే పథకాలకు అర్హులు అవుతారన్నారు. కావున నియోజకవర్గ పరిధిలోని రైతులందరూ దగ్గరలోని రైతు సేవా కేంద్రాలకు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్, ఆధార్‌కు లింకైన మొబైల్ ఫోన్ తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు.

## శభాష్ డిస్కవర్ అనిల్‌కుసన్మానం

అనిల్‌కుమార్ దంపతులను సన్మానిస్తున్న జడ్జి శ్రీనివాస్

**అనంతపురం :** పిచ్చుకల సంతతి పెరగడానికి పర్యావరణ రక్షణకు అనంతపురం డిస్కవరీ అనీల్ కుమార్ చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కోర్టు జడ్జి శ్రీనివాస్ కొనియాడారు. హోమ్ ఫర్ బర్డ్స్ అనంతపురం అనిల్‌కుమార్ గ్రీన్ ఆర్మీ చేపట్టిన పక్షిగూళ్ల కార్యక్రమానికి అరుదైన గౌరవం దక్కడంతో శనివారం జిల్లా కోర్టు సెంట్రల్ హాల్లో అనిల్‌కుమార్ దంపతులను జడ్జి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ నేటి యువతకు అనిల్‌కుమార్ మార్గదర్శి అన్నారు. ప్రతిఒక్కరూ ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హోమ్ ఫర్ బర్డ్స్ బృందం, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 25న సర్వసభ్య సమావేశం

**పుట్లూరు :** ఈనెల 25న సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ అలివేలమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపిటిసిలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు తప్పకుండా హాజరు కావాలని సూచించారు.

## యువత చేతిలో దేశ భవిష్యత్తు : ఎంపి

మాట్లాడుతున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం రూరల్ :** దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత కీలకపాత్ర పోషించాలని ఎంపి అంబికా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శనివారం అనంతపురంలో నిర్వహించిన యువ పార్లమెంట్-2025 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ యువతకు రాజకీయాలపై అవగాహన పెంచడంతోపాటు వారి ఆలోచనలను వ్యక్తీకరించడానికి ఈ కార్యక్రమం గొప్ప వేదిక అన్నారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. దేశానికి మంచి నాయకత్వాన్ని అందించాలంటే సామాజిక సమస్యలపై యువత అవగాహన పెంచుకుని పరిష్కారానికి కృషి చేయాన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రాఘవేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, జెఎన్‌టియు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

## ఆర్‌ఎంపిపై కేసు నమోదు చేయాలి

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

**రాయదుర్గం :** బాలిక మృతికి కారణమైన ఆర్‌ఎంపి వైద్యుడిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొట్రేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఇన్స్‌పెక్టర్ జయనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయదుర్గంలోని బళ్లారి రోడ్డు మూసా క్లినిక్‌లో ఆర్‌ఎంపి వైద్యుడు చేసిన చికిత్స వికటించి బాలిక శుక్రవారం మరణించడం బాధాకరమన్నారు. ఘటనపై పూర్తిస్థాయిలో విచారించి క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## పారిశుధ్య పనుల పరిశీలన

పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్ బాలస్వామి

**అనంతపురం కార్పొరేషన్ :** నగరంలోని 2వ రోడ్డు, టిటిడి కళ్యాణమండపం, ద్వారకా నగర్, అరుణోదయ కాలనీ, నీలిమ థియేటర్ సర్కిల్ ప్రధాన రహదారుల్లో శనివారం చేపట్టిన పారిశుధ్య పనులను కమిషనర్ బాలస్వామి పరిశీలించారు. ముందుగా మొదటి సర్కిల్ మస్టర్ ఆఫీసును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక కోఆప్షన్ సభ్యుడు లక్ష్మిరెడ్డి 3వ రోడ్డు డ్రెయినేజీ టెండర్ పూర్తి అయినప్పటికీ పనులు మొదలు పెట్టలేదనికమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా సాయిబాబా గుడి పక్కన సందులో ఉన్న చిన్న కాలువ పరిస్థితి చూపించి కాలువ నిర్మాణం చేపట్టాలని కమిషనర్‌ను కోరారు. తర్వాత అన్నా క్యాంటీన్ బళ్లారి రోడ్డు నందు ఉదయం అల్పాహారం పంపిణీని పర్యవేక్షించారు. అన్నా క్యాంటీన్లలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, ఆహార నాణ్యతను పాటించాలని ఆదేశించారు. అదేవిధంగా అన్నా క్యాంటీన్లలో ఉన్న డస్ట్ బిన్‌లకు కవర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## నెలాఖరులోపు ఇకెవైసి పూర్తి చేయాలి

**శింగనమల :** మండల వ్యాప్తంగా రేషన్ కార్డుదారుల ఇకెవైసిపి ఈనెలాఖరులోపు పూర్తి చేయాలని తహశీల్దార్ బ్రహ్మయ్య శనివారం ఒక ప్రకటనలో సూచించారు. రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సంబంధిత రేషన్ డీలర్ల వద్దకు వెళ్లి ఇకెవైసి చేయించుకోవాలన్నారు. ఇకెవైసి చేయించుకుంటేనే రేషన్ వస్తుందన్నారు. కావున కార్డుదారులు తప్పనిసరిగా డీలర్లకు సహకరించి తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలన్నారు.

## పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**అనంతపురం :** అనంతపురం పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం కళాశాలలో అంగరంగ వైభవంగా జరిగింది. పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేసిన 1959 నుంచి 2024 వరకూ విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఒకచోట కలుసుకున్నారు. ఈ సందర్భంగా పాతకాలం జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం అప్పుడు చదువులు చెప్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య కన్స్ట్రక్షన్ అధినేత పురుషోత్తమ మురళీకృష్ణ, నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్టు ఛైర్‌పర్సన్ నిర్మలమురళి, తదితరులు పాల్గొన్నారు.

## గజరాంపల్లిలో రీసర్వే గ్రామసభ

గ్రామసభలో మాట్లాడుతున్న వక్తలు

**పామిడి :** మండలంలోని గజరాంపల్లి గ్రామంలో రీసర్వేపై తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి ఆధ్వర్యంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే, ల్యాండ్ రికార్డ్స్ రూప్లానాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రీసర్వే చేపట్టిందన్నారు. గ్రామస్తులందరూ పూర్తిస్థాయిలో సహకరించి పొలాలను సర్వే చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ విజయ్‌కుమార్, మండల సర్వేయర్ మురళీధర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాల సిబ్బందితో సమీక్ష

**పామిడి :** స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి లీనా వసుంధర ఆధ్వర్యంలో రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై రైతు సేవ కేంద్రాల సిబ్బందితో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా రైతుకు ఇవ్వనున్న విశిష్ట సంఖ్య కేటాయింపుపై గ్రామాల వారీగా సమీక్షించారు. మండలంలోని రైతులందరూ మీ పరిధిలోనిరైతు సేవా కేంద్రాల్లో విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఇఒలు శ్రీనివాసరావు, ఫయాజ్, విఎఎలు, ఎంపిఇఒలు, విఎస్‌ఎలు, విహెచ్‌లు పాల్గొన్నారు.

## వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించండి : డిఎంహెచ్‌ఒ

**అనంతపురం :** జిల్లాలో ఎండ తీవ్రత అధికమవుతున్న నేపథ్యంలో వివిధ రంగాల్లో పని చేస్తున్న వారు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని డిఎంహెచ్‌ఒ ఇబి దేవి శనివారం ఒక ప్రకటనలో సూచించారు. ముఖ్యంగా కార్మికులు, రైతులు, కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, ఇటుకుల బట్టీల్లో పని చేసే కార్మికులు, పశువులు, గొర్రెలు, మేకల కాపర్లు, వృద్ధులు, పసిపిల్లలు, గర్భిణులు ఉదయం 10 గంటలలోపు, సాయంత్రం 4 గంటల తర్వాత సమయాల్లోనే పనులు చేసుకోవాలన్నారు. తప్పని పరిస్థితిల్లో బయటకు వెళ్లాల్సి వస్తే తెలుపు రంగు పలుచటి కాటన్ వస్త్రాలు, టోపీ ధరించాలన్నారు. తలనొప్పి, తల తిరగడం, నీరసం, జ్వరం, నాలుక ఎండిపోవడం, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు.

## ఎంఎస్‌టిఎస్‌ఇలో 'మాంటిస్సోరి' హవా

**ప్రజాశక్తి -అనంతపురం**

ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో మాంటిస్సోరి యాజమాన్యం

యూనిఫైడ్ వారు నిర్వహించిన ఎన్ఎస్‌టిఎస్ఇ పరీక్షలో మాంటిస్సోరి విద్యార్థులు ర్యాంకులు సాధించారు. 9వ తరగతి చదువుతున్న టిఆర్ సాయి కౌశల్ ఆలిండియా 23వ ర్యాంకుతో నేషనల్ అచీవర్‌గా గుర్తింపు పొంది నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందుకున్నారు. అలాగే 3వ తరగతి చదువుతున్న తాహీర్, 4వ తరగతి చదువుతున్న సన్నిధి, 6వ తరగతి విద్యార్థి ఘనశ్యామ్, స్వరూప్, 8వ తరగతి విద్యార్థులు శ్రావ్య, తన్విక 6, 13, 16వ రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను కరస్పాండెంట్ సి.సుర్యనారాయణరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి మాధవి, ప్రిన్సిపాల్ పద్మావతి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌ను కలిసిన పత్తి చంద్రశేఖర్

**అనంతపురం కలెక్టరేట్ :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత కొణిదెల పవన్‌కళ్యాణ్ కర్నూలు పర్యటన నేపథ్యంలో జనసేన పార్టీ పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ కలిశారు. ఓర్వకల్లు విమానాశ్రయంలో అహుడా చైర్మన్ టిసి వరుణ్‌తో పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పత్తి చంద్రశేఖర్‌ని పవన్ కళ్యాణ్ ఆప్యాయంగా పలకరించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కూటమి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆదేశించారు.

## ఎమ్మెల్యే గుమ్మనూరును కలిసిన వికలాంగుల సమైక్య సభ్యులు

**పామిడి :** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్‌ను కర్నూలు జిల్లాలోని ఆలూరులో ఉన్న ఎమ్మెల్యే స్వగృహంలో మండల విశాల ఫ్రెరర్ వికలాంగుల మండల సమైక్య సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పామిడిలో వికలాంగుల కాలనీ ఏర్పాటు చేయాలని, భవనానికి కాంపౌండ్ వాల్, వాష్‌రూములు, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాల ఫ్రెరర్ వికలాంగుల మండల అధ్యక్షుడు కేశవాచారి, సెక్రటరీ సర్వేష్, జాయింట్ సెక్రెటరీ వంకరాజులాలువ నాగభూషణ, మాతకు శివన్న, మాజీ అధ్యక్షుడు పిఎస్ బందేసాబ్, నరసింహులు, వడ్డే లక్ష్మయ్య, రామగిరి రాజేష్ పాల్గొన్నారు.

## రీసర్వేపై అవగాహన ర్యాలీ

**కళ్యాణదుర్గం రూరల్ :** కంబదూరు మండలంలోని ములకనూరు గ్రామంలో రీసర్వేపై శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆర్‌డిఒ జి.వసంతబాబు మాట్లాడుతూ సర్వేకు వెళ్లే ముందు సంబంధిత రైతులకు తప్పకుండా సమాచారం ఇవ్వాలని అధికారులకు సూచించారు. హాజరు కానీ రైతులకు కనీసం మూడుసార్లు అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, డివిజనల్ సర్వేయర్, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

## 24న వాహనాల వేలం

**గుత్తి :** వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలకు ఈనెల 24వ తేదీన వేలంపాట నిర్వహించనున్నట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఇ.మోహన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గుత్తి ప్రొహిబిషన్ ఎక్సైజ్ చేసిన పరిధిలో నాటుసారా, అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడ్డ వాహనాలను వేలం వేయనున్నట్లు తెలిపారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్‌స్టేషన్‌లో బహిరంగ వేలంపాట ఉంటుందన్నారు.

## రుద్రభూమిలో సౌకర్యాల కల్పనకు భూమిపూజ

**ఉరవకొండ :** ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు పయ్యావుల శ్రీనివాసులు సహకారంతో పట్టణంలోని వీరశైవ రుద్రభూమిలో బోరు, మోటార్ సిస్టం ట్యాంకు, కరెంట్ సరఫరా ఏర్పాటుకు శనివారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి గవిమఠం సంస్థాన ఉత్తరాధికారి కరిబసవ రాజేంద్రస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం నాయకులు పాటిల్ నిరంజన్‌గౌడ్, అమిద్యాల యోగేష్, దేశాయి వీరేష్, మోపిడి చంద్రమౌళి, నీలకంఠ, బసవరాజు, డిష్ మల్లికార్జున, పాటిల్ రామ్మోహన్, నింబగల్లు కిషోర్, వార్డు మెంబర్లు రామాంజనేయులు, ప్రభాకర్, నాయకులు ఆకుకూర నాగరాజు, కాంట్రాక్టర్ ముష్టూరు బాషా, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల రక్షణ చట్టంపై అవగాహన ఉండాలి

**ఆత్మకూరు :** పిల్లల రక్షణ చట్టం (పిఒసిఎస్‌ఒ)పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని జిల్లా జడ్జి హరిత సూచించారు. శనివారం మండల కేంద్రంలో పిల్లల రక్షణ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా దిశ యాప్, అబ్బాయిలు, అమ్మాయిలను ఎలా పెంచాలి, ఆడపిల్లలో ధైర్యాన్ని ఎలా నింపాలి, న్యాయస్థానంలో లైంగిక వేధింపులకు గురైన మహిళలు న్యాయస్థానంలో ఎలా దరఖాస్తు చేసుకోవాలి, వారి బాధలను ఎలా చెప్పాలనే విషయాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ లక్ష్మీనరసింహ, తహశీల్దార్ లక్ష్మీనాయక్, ఎస్ఐ విజయనాయక్, ఎపిఎం పద్మావతి, సీసీ కొండయ్య, డాక్టర్ వనజ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లావణ్య, గ్రామ సంఘం అసిస్టెంట్ శివమ్మ, అంగన్వాడీ హెల్పర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కెజిబివిలో దరఖాస్తుల స్వీకరణ

**ప్రజాశక్తి-కణేకల్లు**

కెజిబివిలో 2025-26 సంవత్సరం కెజిబివిలో 6వ తరగతిలో ప్రవేశానికి ఇంటర్ మొదటి సంవత్సరం సిఇసి కోర్సులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కణేకల్లు కెజిబివి ప్రిన్సిపాల్ మంజుల శనివారం ఒక ప్రకటనలో కోరారు. 7, 8, 9, 10, 12వ తరగతుల్లో మిగులు సీట్లకు సంబంధించి బాలికలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వచ్చేనెల 11వతేదీ వరకూ ఆన్‌లైన్‌లో అప్లికేషన్లు అందుబాటులో ఉంటాయన్నారు. దరఖాస్తును https://apkgbv.apcf-ss.in సైట్ ద్వారా పొందవచ్చన్నారు. ఎంపికైన విద్యార్థులు ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చన్నారు.

**గుత్తి :** కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రుద్రాక్షి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాలయంలో ఆరో తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీహెచ్డబ్ల్యు (బాలికలు) ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 11వ తేదీ వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

**నార్పల :** బాలికల భద్రత, భవిత, భరోసాన్ని ఇచ్చే కెజిబివిల్లోనే పిల్లలను చేర్పించాలని మండల కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారిణి నిర్మల శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈనెల 22 నుంచి ఏప్రిల్ 11వతేదీ వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్ (బడి మానేసిన వారు) పేద, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, బిపిఎల్ బాలికలు మాత్రమే అర్హులు అన్నారు. దరఖాస్తు https://apkgbv.apcfss.in సైట్ ద్వారా పొందవచ్చన్నారు. పూర్తి వివరాలకు సెల్ 70751 59996, 70750 39990 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

**బెలుగుప్ప :** కెజిబివిలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 6 నుంచి 10వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఒ, ప్రిన్సిపాల్ నవరత్నబాయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 11వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## చలివేంద్రం ప్రారంభం

**ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్**

చలివేంద్రంలో రైతుసంఘం నాయకులు

మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని రైతు సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని నంద్యాల రోడ్డు ఆర్‌కె కాంప్లెక్స్‌లో శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం నాయకులు మాట్లాడుతూ పట్టణానికి వచ్చే మండల రైతులు, ప్రజలు అవసరాల నిమిత్తం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల కార్యదర్శి రాజారామిరెడ్డి, శిరీషా, స్థానికులు ఐస్ రాజా, హరి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

**రాయదుర్గం :** పట్టణంలోని రైల్వేస్టేషన్ వద్ద భారతీయ మజ్దూర్ సంఘ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా మొదటిరోజు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌మాస్టర్ ఉమామహేష్, ఆటో డ్రైవర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రోగులకు పూర్తిస్థాయిలో వైద్యం అందించాలి

**ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది పూర్తిస్థాయిలో వైద్యం అందించాలని వైద్యాధికారి డాక్టర్ రాజేష్‌కుమార్ సూచించారు. శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో నెలవారీ సమీక్ష నిర్వహించారు. ముందుగా గతేడాది ఏప్రిల్ నుంచి ఈఏడాది మార్చి వరకూ వార్షిక ప్రగతి, రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్‌సిడీ సర్వే, ఆర్‌సిహెచ్ సర్వే వందశాతం పూర్తి చేయాలని సూచించారు. వేసవికాలం కావడంతో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన రాణిఏస్తేర్‌ను పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ మేరి, సూపర్‌వైజర్ రామలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి

**ప్రజాశక్తి-గుత్తి**

కార్యక్రమంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కాశీ విశ్వనాథ ఆచారి

బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గుత్తి సీనియర్ సివిల్ జడ్జి ఎం.కాశీ విశ్వనాథాచారి పిలుపునిచ్చారు. శనివారం పెద్దవడుగూరు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో గుత్తి మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉష అధ్యక్షతన బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం (పోక్సో)పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ బాల్య వివాహాలు అనేక అనర్థాలకు దారితీస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు అధికంగా జరుగుతున్నాయని చెప్పారు. వాటిని అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ న్యాయవాది వీసీ గంగాధర్ కుమార్, కోర్టు టైపిస్ట్ ఎస్.సాదిక్‌వలి, ఉపాధ్యాయినులు, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవిపై అవగాహన అవసరం

**ప్రజాశక్తి-శింగనమల**

### పోస్టర్ల విడుదలలో మెడికల్ ఆఫీసర్లు

శింగనమలలో పోస్టర్లను విడుదల చేస్తున్న వైద్యసిబ్బంది

హెచ్ఐవి/ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చంద్రకళ, ప్రవీణ్ సూచించారు. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ విభాగం (దిశ) ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో ఐఇసి పోస్టర్లు, ఫోమ్ బోర్డ్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా హెచ్ఐవి ఎలా వస్తుంది, ఎలా రాదు, వచ్చిన వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు ఆంజనేయులు, శ్రీరంగ నాయకులు, పుష్పలత, హెడ్‌నర్స్ వరలక్ష్మి, స్టాఫ్‌నర్స్ వహీదాబి, పార్వతి, జోష్న, ల్యాబ్ టెక్నీషియన్ గీతాదేవి, సురేష్, ఐసిటిసి కౌన్సిలర్ వెంకటపతి, టిబి నివారణ సూపర్‌వైజర్ ఉమాదేవి, డిఆర్‌పి రమేష్‌యాదవ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

**రాయదుర్గం :** రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం (దిశ), జిల్లా వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన ఎయిడ్స్‌కు సంబంధించిన సమాచార, విద్య, కమ్యూనికేషన్‌కు సంబంధించిన పోస్టర్లు, ఫోమ్ బోర్డ్స్‌ను శనివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మేర్సి జ్ఞానసుధా, ఐసిటిసి కౌన్సిలర్ కృష్ణమూర్తి, వైద్యాధికారులు మాధవి, అజహర్ ఖాన్, మాస్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ నీలకంఠ, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాధులపై అవగాహన ఉండాలి

**ప్రజాశక్తి-అనంతపురం**

గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా నివారణ అధికారి డి.ఓబులు సూచించారు. శనివారం నగరంలోని జిల్లా మలేరియా కార్యాలయంలో జిల్లాలోని మలేరియా సభ్యులు, యూనిట్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జిల్లాలో నమోదైన 52 ఫైలేరియా కేసులకు మార్బిడిటీ మేనేజ్‌మెంట్ కింద రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన కిట్లను మలేరియా సబ్‌యూనిట్ అధికారులకు అందజేశారు. అసిస్టెంట్ మలేరియా అధికారి కె.సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఇంటింటికీ వైద్య ఆరోగ్య సిబ్బంది క్రమం తప్పకుండా క్షేత్రస్థాయిలో ఫీవర్ సర్వే నిర్వహించి ప్రజలకు కాలానుగుణ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిహెచ్ఇఒలు కె.గిరిధర్‌రెడ్డి, బత్తుల కోదండరామ్‌రెడ్డి, మద్దయ్య, మునాఫ్, రామకృష్ణ, నాగేంద్రప్రసాద్, రమేష్, హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీధర్, రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన అంగన్వాడీల శిక్షణ

**ప్రజాశక్తి-శింగనమల**

శిక్షణకు హాజరైన అంగన్వాడీలు

మండల పరిధిలోని పెరవలి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మూడు రోజుల పాటు అంగన్వాడీలకు ఇచ్చిన శిక్షణ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఒ ఉమా శంకరమ్మ మండల వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో 0 నుంచి ఆరేళ్లలోపు చిన్నారులకు పోషణతోపాటు విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. పిల్లలు ఎదగడానికి మంచి పోషకాహారం, ఆకుకూరలు తినేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పి.ఉమాదేవి, అంగన్వాడీలు ధనలక్ష్మి, రమణమ్మ, రత్నమ్మ, నాగేశ్వరమ్మ, కాంతమ్మ, భారతమ్మ, నాగమ్మ, ప్రమీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**పుట్లూరు :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అంగన్వాడీల శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. చివరి రోజు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లావణ్య అంగవైకల్యం కలిగిన పిల్లలను అంగన్వాడీ కార్యకర్తలు ఎలా గుర్తించాలి.. వారి రక్షణ, పోషణ ఎలా అందించాలనే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు, తదితరులు పాల్గొన్నారు.

**నార్పల :** మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయ భవనంలో అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. సిడిపిఒ భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణలో శిక్షకులుగా సూపర్‌వైజర్లు రాజామణి, సునాలిని, మధుమాలిని వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఫారంపాండ్ పనులకు భూమిపూజ

**పుట్లూరు :** మండల కేంద్రంలోని ఎ.సువర్ణ పొలంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఫారంపాండ్ పనులను ఎంపిడిఒ అలివేలమ్మ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు ఓబులేసు, ఎపిఒ నరేంద్ర, బిఎఫ్‌టి రామాంజనేయులు, టిఎ తేజేశ్వర్‌రెడ్డి, ఉపాధి సిబ్బంది, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న వక్తలు

**పామిడి :** మండలంలోని సొరకాయలపేట గ్రామంలో ఎంపిడిఒ తేజోష్ణ ఆధ్వర్యంలో ఫారంపాండ్ పనులకు శనివారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.